# చెప్పుదెబ్బ

యస్. ద్వారకానాథ్



ఎవరు చేసినా తప్పు తప్పే. తెలియక చేసిన తప్పు తెలుసుకున్న తరువాత దిద్దుకోగల అవకాశం ఎప్పుడూ ఉంటుంది. తప్పు చేస్తున్నామని తెలిసి కూడా చేస్తూఉండే వాళ్ళని ఏమనాలో తెలియదు !

* * *

గత రెండు సంవత్సరాలనుండి గుమస్తా గుర్నాధం నాకు రూమ్‌మేటు. వయసులోనూ బాధ్యతల్లోనూ మా యిద్దరికీ విపరీతమైన వ్యత్యాస ముండటంతో రూమ్ మేట్సువరకే మాస్నేహం పరిమితమయింది

కారణం ఏదైనా కానీ ఈ నలభై ఐదవ ఏట కూడా వివాహం చేసుకోవాలని అనుకోవడంలేదు.

గుర్నాధం నా కన్నా ఇరవై యేళ్ళ చిన్నవాడు. వేషభాషల్లో అన్ని విధాలా అతనికీ నాకూ చాలా వ్యత్యాసముంది.

గొట్టాం ప్యాంటు ఫ్లోటు బొక్కా, పాయింటెడ్ బూటు. చేతికి ఫావరీ లూబావాచీతో, ఎప్పుడూ చేతిలో సిగరెట్‌తో ఉండే గుర్నాధం 'ఏమిటండీ గురువుగారూ విశేషాలు' అని ఖచ్చితంగా రోజుకు రెండుసార్లు మాత్రమే పలుకరించేవాడు. ఆ పలకరింపులో తప్పనిసరిగా ఏదయినా మాట్లాడాలి. అనే భావం మాత్రమే నాకగుపించేది.

'ఆ ఏమున్నయ్యండీ' అని సమాధానం నా నుండి అతనికి మామూలే

ఇంకో రకమైన నటువంటి ఆప్యాయత, అభిమానము, గౌరవ. ఇవేవీ మేమిద్దరం ఒకరినుంచి ఒకరం ఏనాడూ ఆశించలేదు.

కారణం జీవితంపై నాకుగల విరక్తి, అతనికీ గల ప్రత్యేకమైన అనురక్తి.

అయితే రెండురోజుల్నుండిగుర్నాధం రూముకు రాకపోయేసరికి అతన్ని గురించి వాళ్ళ ఆఫీసుకు ఫోను చేసి కనుక్కున్నాను. పదిహేను రోజులు శెలవు పెట్టి అర్జంటుగా ఊరెళ్ళాడని తెలిసింది. నాకు చాలా ఆశ్చర్యమేసింది. ఎప్పుడు ఊరెళ్ళినా నాతో ఓ మాట చెప్పివెళ్ళే గుర్నాధం ఇంత అకస్మాత్తుగా ఊరెళ్ళాడంటే ఏమైనా టెలిగ్రాం అందిందా? వాళ్ళ వాళ్ళకెవరికయినా ఒంట్లో బాగోలేదా? లేక ఏదయినా పెళ్ళి సంబంధం కోసం అతని తల్లిదండ్రులు అర్జంటుగా కబురు పెట్టారా? ఎన్నో ప్రశ్నలు ఆలోచించు కుంటూ ఉండగానే రెండు రోజులు గడచి పోయ్యాయి.

రోజూ ఒకరితో ఒకరం ఎక్కువగా మాట్లాడుకోక పోయినా, అతనులేని ఈ రెండు రోజులూ ఏదో తెలియని ఒంటరితనం పీలయ్యాను. మూడవ రోజునుండి ఒంటరి తనానికి బాగా అలవాటు పడ్డాను.

అతన్ని గురించిగాని అతని వివాహము, మంచీ చెడూ, గానీ ఆలోచించే అవసరమూ, తీరికీ నాకు లేవు.

ఇంటివద్ద నున్న రోగిష్టి తల్లి. పెళ్ళి కావలసిన చెల్లెళ్ళు. వీళ్ళను గురించి ఆలోచించ డానికే టైము చాలటంలేదు. కుటుంబ పోషణ అంతా నా ఒక్కడి జీతం మీద ఆధారపడింది. వెనుక ఆస్తిపాస్తులు సున్న.

పది రోజుల తరువాత గుర్నాధం నుండి ఓ కవరొచ్చింది. కవరుపైన గుర్నాధం సంతకముంది. కవరు బరువుగా ఉంది. ఆశ్చర్యపోయాను ఇంత పెద్ద ఉత్తరం దేన్ని గురించి వ్రాశాడా అని ఆసక్తితో చదవ నారంభించాను.

సుబ్బారావుగారికి

గుర్నాథం వ్రాయుట మీతో మాట మాత్రం చెప్పకుండా వెళ్ళిపోవటమూ' నేను మీకు ఉత్తరం వ్రాయుట, రెండూ మీకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయని నాకు తెలుసు.

సూటిగా రాస్తున్నాను. కంట్రోలాఫీసులో టైపిస్టు రాధిక మీకు బాగా తెలుసనుకుంటాను.

ఆ అమ్మాయి నన్ను చెప్పుతో కొట్టింది. కొట్టవలసిన విషయానికే కొట్టింది

నేను రోజూ ఆఫీసు కెళ్లేటప్పుడు ఆ అమ్మాయి

నాకు ఎదురుపడేది యాంత్రికంగా. మొట్ట మొదట నేనేమీ పట్టించుకోలేదు. తరువాత క్రమక్రమంగా ఆ అమ్మాయి కోసమే రోజూ అదే సందులో ఎదురుపడటం ప్రారంభించాను. ఆ అమ్మాయి ఏ రోజూ నన్ను తలెత్తి చూసేదికాదు. అయితే ఎప్పుడయినా చూస్తుందేమోనన్న ఆశతో నేను ఆ అమ్మాయిని చూసేవాడిని. ఒకరోజు ఆ అమ్మాయి నన్ను సూటిగా ఆపాదమస్తకం పరిశీలించి చూసింది. నవ్విందనికూడా నేననుకున్నా నా రోజు. అయితే నవ్వలేదని ఇప్పుడు తెలిసింది.

నవ్విందనుకున్న తర్వాత రోజు కూడా ఎదురయ్యాను. ఆ రోజు నా కెంతో ఉత్సాహంగా ఉంది. అటూ ఇటూ చూశాను. ఎవ్వరూ లేరని నిర్ధారించుకున్నాను. ఆ అమ్మాయికి దగ్గరగా, చాలా దగ్గరగావెళ్లూ చెంగు పట్టుకోవాలాగి 'రాధికా' అన్నాను.

అంతే గబుక్కున వంగి చెప్పుతీసుకొని ఎడా పెడా రెండు వాయించి 'మిస్టర్ సభ్యత సంస్కారం చాలా అవసరం, చాలా రోజుల్నుండి నీ వెకిలి చేష్టలు గమనిస్తున్నా నీకు తెలియకపోతే. నే చెబుతున్నాను విను నాకు పెళ్ళయింది ఒక కొడుకు. నా భర్త భీమాకంపెనీ ఏజంటు, పేరు రామారావ్' అని అంటూ దురుసుగా వెళ్ళిపోయింది. అలాగే స్థాణువులా నిల్చుండిపొయ్యాను తలకొట్టేసినంత పనయ్యింది.

"ఏమిటి సార్ గొడవ ఏం జరిగింది" అంటూ వెనకనుండి ఆఫీసు ప్యూను పుల్లయ్యదగ్గరకొచ్చాడు అదిరి పడ్డాను. పై ప్రాణం పైనే పోయింది. అవమానం భరించలేక పోయాను. ఆ అమ్మాయి చెప్పుతో కొట్టిందానికన్నా, ప్యూను పుల్లయ్య చూశాడే అని ఎక్కువబాధ పడ్డాను. అవమానం భరించలేక పోయాను. ఇక ఆఫీసంతా తెలిసి పోతుంది. ఒక్కక్షణంకూడా అక్కడ ఉండకూడదను కున్నాను.

దగ్గరున్న కాఫీహోటలుకు తీసుకెళ్ళి మర్యాదగా తిన్నంత బిల్లు, పుల్లయ్య చేతిలో ఐదు రూపాయల నోటూ, సెలవు చీటీ పెట్టి రైలెక్కాను.

ఇదీ జరిగింది. ఇప్పుడు నా మైకం తీరింది తీరిగ్గా ఆలోచించాను. నేను చేసింది తప్పా? కాదా? అది మాటికిమూరు పాళ్ళు తప్పని తెలుసుకొన్నాను.

కాని మనసులోని విషయం మరొకరితో చెప్పు కొంటే కాస్త బరువుతగ్గు తుందను కొన్నాను మన యిద్దరిమధ్యా ఎక్కువ ఆత్మీయతా ఆప్యాయతాచోటు చేసుకోకున్నా, మీకన్నా చెప్పుకో దగ్గవారు కనపడ లేదు.

చివరికి ఒకే నిర్ణయానికి వచ్చాను. ఇక ఆ ఆఫీస్లో ఉద్యోగం చేయలేను. ట్రాన్స్ఫర్‌కోసం హెడ్ ఆఫీసుకెళ్ళి ప్రైవ్ చెయ్యాలను కొంటున్నాను.

పూర్తిగా చదివి మీ సలహాతోపాటు తప్పక జవాబు వ్రాయగోర్తాను.

ఇట్లు,
గుర్నాథం.

ఉత్తరం మరో మారు చదువుకున్నాను. ఆశించని, అనవసరపు పెద్దరికం పైబడ్డందుకు ఏదోలా ఫీలయ్యాను. ఏం జవాబు రాయాలి అని ఆలోచించాను

గుర్నాథం చేసింది చాలా మూర్ఖమైన పని. అందునా పెళ్ళయి కాపురం చేసుకుంటున్న రాధికతో ఎందుకీ వెకిలి చేష్టలు. రాధిక, ఆవిడ భర్త రామారావు నాకు బాగా పరిచయం. అప్పుడప్పుడు వాళ్ళ యింటికెళ్తూ ఉండేవాణ్ణి.

అయినా అన్నింటికంటె నాకాశ్చర్యం కలిగించే దేమంటే రాధిక ఏ మాత్రమూ అందమైంది కాదు. కనీసం మనిషిలో ఆకర్షణ అవగింజంతయినా లేదు. నల్లగా, పొట్టిగా, బొద్దుగా, డిబ్బరొట్టెలా ఉండే రాధికమీద గుర్నాథానికి మనసుపోయిందంటే వింతగా వుంది.

అందగత్తె అయినా, అనాకారియైనా గుర్నాథం ఆ విధంగా ప్రవర్తించటం చాలా మూర్ఖమైన పని.

రాధిక అందగత్తె కాకపోయినా, చాలా కలుపుగోలుతనంగా, మర్యాదగా మాట్లాడే స్వభావంగలది. ఆవిడ భర్త రామారావుకూడా చాలా నెమ్మదస్తుడు. కొంచం వంగినట్టుంటాడు. నుదుటిమీద గోవింద నామంలా నిలువుగా ఒక మచ్చ. రాధిక కన్నా అందంగా ఆకర్షణీయంగా ఉంటాడు. వాళ్ళకు ఒక కొడుకుకూడా. ఆమె పైవిస్ట్ అతను భీమాకంపెనీ ఏజంటు.

ఇదీ వాళ్ళను గురించి నాకు తెలిసిన విషయాలు సలహాతోపాటు జవాబు వ్రాయమన్న గుర్నాథానికి ఈ క్రింది విధంగా ఉత్తరం రాశాను.

డియర్ గుర్నాథం

తప్పుచేయడంకంటె, తెలుసుకున్నతరువాత తప్పును ఒప్పుకొని, చేసినతప్పుకు క్షమాపణ కోరుకోవడం చాల గొప్ప విషయం. జరిగిందానికి బాధ పడుతున్నావు. వెంటనే యిక్కడికిరా

నాతోపాటు ఆ అమ్మాయి ఇంటికెళ్ళి జరిగిందానికి విచారం వెలిబుచ్చుదాం. తప్పకుండా మన్నించగల సంస్కారం వాళ్ళకుందని నా నమ్మకం. ఇక ఆఫీసులో అందరికీ తెలుస్తుంది. చాలా అవమానం అవ్వొచ్చు. ముందుజాగ్రత్తకై, చేసినపనికి ఆమాత్రపుశిక్ష చాలా అవసరమని నా అభిప్రాయం. మరోలా అనుకోకు.

సామాన్యంగా తప్పులు అందరం చేస్తుంటాము, కానీ వాటిని దిద్దుకొని, ముఖ్యంగా తెలుసుకోవటం చాలా గొప్పదనం. అనుభవంలో, వయసులో అన్నివిధాలా చాలాచిన్నవాడివి. సహజంగా తొందర ఎక్కువ.

తప్పు చేయడంకోసం ఎంత తొందరపడ్డావో, క్షమాపణ వేడుకోవటానికి కూడా అంతేతొందర పడగలవని ఆశిస్తున్నాను.

వెంటనే బయలుదేరి రావలయును.

ఇట్లు
సుబ్బారావు

నాలుగురోజుల తరువాత రాత్రి పదిగంటల బండికి గుర్నాథం వచ్చాడు. నా ఉత్తరం పనిచేసినట్టుంది. నా సలహాకూడా నచ్చినట్టుంది నాకు చాలా సంతోషంగా ఉంది. నన్ను నేనే అభినందించుకున్నాను.

తరువాతరోజురాత్రి భోజనాలతరువాత రాధికవాళ్ళ ఇంటికి వెళ్దామని నిశ్చయించుకొన్నాము. మరుసటిరోజురాత్రి భోజనానికి బయలుదేరాము. అలవాటుపడ్డ పెంపుడు జంతువులా నావెంట నడుస్తున్నాడు గుర్నాథం. తనేమైనా మాట్లాడాలని నాకనిపించింది. అదేం జరగలేదు.

ఉదయంనుండి గమనిస్తున్నా, మునుపటి ఉత్సాహము, చలాకీతనమూ, ఏవీ గుర్నాథంలో కనిపించలేదు.

గుర్నాథంలాంటి ఆధునికయువకుడు ఒకేఒక్క సంఘటనతో, ఇంతపూర్తిగా, మనస్ఫూర్తిగా మారిపోయాడంటె, నాకు ఆశ్చర్యంగా ఉంది.

మౌనంగా ఆలోచిస్తూ నడుస్తూఉంటే, వెంట్రుక వాసిలో గుర్నాథాన్ని రివ్వున దూసుకుపోతూ, నావైపుచూసి నవ్వుతూ వెళ్ళిపోయిన స్కూటర్‌వాలా రాఘవరావు 'మీరు నడుస్తున్నది గాంధీ సెంటరులో జాగ్రత్త' అని హెచ్చరించినట్టయింది.

సెంటరు మలుపుతిరిగాము. గుర్నాథం సిగరెట్టు వెలిగించుకుంటున్నాడు. నా తలలో మాత్రం స్కూటర్‌మీద వెళ్ళినరాఘవరావు మెదులుతున్నాడు.

నేను రాఘవరావు బి ఎ దాకా కలసి చదువుకొన్నాము. తరువాత అతికష్టంమీద నేను గ్రామీణ సెంపక కేంద్రంలో గుమస్తాగా చేరాను, ఈ రోజు కూడా నేను గుమస్తానే.

కానీ రాఘవరావు ఈరోజు స్త్రీ సంక్షేమశాఖలో అసిస్టెంటు డైరెక్టరు.

అతని మామగారు సమసమాజశాఖలో ఉపమంత్రిగారు.

'అజంతా' హోటల్లో భోజనం కానిచ్చి, గాంధీ సెంటరు చేరేసరికి టవర్‌క్లాక్ సరిగ్గా తొమ్మిదిన్నర గంటలు సూచిస్తూ ఉంది.

రాధిక, రామారావులు ఈవేళప్పుడు ఇంట్లోనే వుంటారు' అన్నాను గుర్నాథంతో. ఏం జవాబు చెప్పాలో గుర్నాథానికి తోచలేదు. ఇబ్బందిగానన్ను చూశాడు. అసలు నా ప్రశ్నకు జవాబు ఆశించలేదు.

శివాలయంవీధి లోని రాధికవాళ్ళ యిల్లు సమీపించాము ఇంట్లో ట్యూబులైటు వెలుగుతున్నట్లు కిటికీలో నుండి తెలుస్తూఉంది.

కాంపౌండుదాటి వరండా మెట్లెక్కాను, వెనక్కోమారు చూశాను, గుర్నాథం చివరి మెట్టు మీద నిలబడి సిగరెట్టు అంటించుకో బోతున్నాడు.

వరండాలో స్కూటరుంది. రాధిక భర్త రామారావుకూడా ఇంట్లోనే ఉన్నాడనుకున్నాను స్కూటరు చూసి.

'రామారావుగారూ' పిలిచాను జవాబు లేదు. మరోమారు పిలిచాను. ఈమారు కొంచెం గట్టిగా పిలిచాను సమాధానం లేదు.

అదివరకే వాళ్ళతోఉన్న పరిచయంకొద్దీ డోర్ కర్టెను ప్రక్కకు నెట్టి తలుపు కొంచెం ముందుకు తోశాను. గడియ పెట్టనట్టుంది. వెంటనే తెరుచుకుంది.హాల్లోకిఒక్కడుగు ముందుకువేశాను. గుప్పుమని బ్రాందీవాసన వేసింది. బిత్తరపోయాను. అలాగే ఎదురుగా చూశాను. ఉయ్యాలలో రెండేళ్ళ వాళ్ళబాబు ప్రశాంతంగా నిద్రపోతున్నాడు.

ఊయల వెనుక అల్మారాలో బుద్ధుడు, గాంధీ

[మిగతా 66 వ పేజీలో]

# ఉత్తరాలు

[2 వ పేజీ తరువాయి]

నేను విచారిస్తున్నాను. ఈసారి ఇటువంటి లోపాలు జరగకుండా చూడగలరని మనవి

[సంపాదకులకు ఆ విషయం తెలియడం కష్టం. సం॥]

పంతంగి రవీంద్ర శ్రీనివాసరావు,
జగ్గయ్యపేట.

ఈ వారం ప్రగతి ముఖ చిత్రంగా ఉలం ఆకర్షణీయంగా ఉన్నాడు.

జి. రాఘవగారు రచించిన "హృదయమున్నవాడైతే..." అను కథ చదివిన నా హృదయం ద్రవించింది.

ధూపాటి సంపత్కుమారాచార్యగారు వ్రాసిన "ప్రేమాయణంలో పిడకలవేట" అను కథను ఏదో పత్రికలో చదివినట్లు గుర్తు పత్రిక పేరు మర్చిపోయాను కాని కథలోని థీమ్ అంతా ఇదివరకు చదివినదే ఉంది.

మూడు సీరియల్స్ బాగున్నవి నవీన్‌గారి "విచలిత" సీరియల్ ఎప్పుడు ప్రారంభమవుతుందా అని ఎదురు చూస్తున్నాను.

మీ సంపాదకీయం చదివాను బాగుంది కవితలు మంచివి ప్రచురిస్తున్నందుకు మీకు నా కృతజ్ఞతాభివందనం. పాఠకుడు వ్రాసిన లేఖకు మీ జవాబు సమంజసంగాయుంది.

గుమ్మళ్ళ విరల్, మచిలీపట్నం.

ఉలం ముఖచిత్రంగా వెలువడిన "ప్రగతి" నన్నమితంగా ఆకర్షించింది. ఈ వారం కథలలో "చిక్కు తెచ్చిన కథ", "ప్రేమాయణంలో పిడకల వేట" హాస్యముగానూ భావయుక్తముగానూ ఉన్నవి. ముఖ్యంగా మూడు సీరియల్స్ ఇంట్రెస్టుగా సాగుతున్నాయి. "తారావాణి" శీర్షికను శ్రీమతి జమున ప్రతిభావంతంగా నిర్వహిస్తున్నారు నూతన రచయిత (త్రు)లకు (మి) మా ప్రగతిలో స్థానాన్నిస్తున్నందుకు మీకు నా అభివందనలు. "విశేషాలు-సశేషాలు" శీర్షిక ప్రగతికి ఆణిముత్యం వంటిది.

జి. వి. రాఘవేంద్రరావు, మచిలీపట్నం-1.

17 12.71 ప్రగతి ముఖచిత్రం చాలా బాగుంది. శ్రీ ధూపాటిసంపత్కుమారాచార్య రచించిన "ప్రేమాయణంలో పిడుకల వేట" కథ బాగుంది. కామిశెట్టి విజయ రచించిన "చిక్కు తెచ్చిన కథల"లో జాయా రమ్య, నారాయణల సంభాషణలు చాలా బాగుంది లతగారు రచించిన "నరకానికి నిచ్చెనలు" చాలా బాగుంది వారికి నా ధన్యవాదాలు. ఇతర పత్రికల వలెనే జోక్స్‌కూడా హెచ్చు చేస్తే బాగుంటుందని ఆశిస్తూ యున్నాను.

శరకడం జగన్నాధరావు, అనకాపల్లి.

ఉందనటానికి ఏ మాత్రం సందేహంలేదు. పోల్కంపల్లిగారి నిశరాత్రిలో నక్షత్ర ప్రభలు సీరియల్ కొత్త తరహాగా ఉండి ఇంటెరెస్టింగ్‌గా ఉన్నది. పెద్దకథ హౌ - టూ - వా లేక్ ఏమవుతుందోనని ఆతృతగా ఉన్నది కథలలో చిక్కు తెచ్చిన కథ ప్రతీకారం కథలు బాగున్నాయి. ధూపాటి సంపత్ కుమార్ వ్రాసిన ప్రేమాయణంలో పిడకల వేట అనుకథ ఇదివరకు ఒక పత్రికలో ప్రచురింప బడినది కానీ రచయిత పేరు. పత్రిక పేరు సరిగా గుర్తులేదు ఉత్తరాలు అలస్యంగా ప్రచురించవద్దు.

ఆలపాటి శివ శంకర ప్రసాద్,
ఆలపాటి హరి హర ప్రసాద్,
రాజేంద్ర నగర్.

ఈ వారం చలంగారి చిత్రం ప్రగతికి ఎంతో అందాన్ని చేకూర్చింది, "హృదయమున్నవాడైతే" జి. రాఘవగారి కథ ప్రగతికి హైలైట్. ఆర్థిక సమస్య ఒక వైపు. అవి నీతిని ప్రోత్సహించే ప్రసాదరావు. రామారావుల మధ్య అడకత్తెరలో పోకల్లా. ఈ భారత దేశంలో ఎంతమంది ఉన్నారో. తను బాగా వ్రాశానని ఫస్టుక్లాస్ వస్తుందని ఎదురు చూస్తూ, కనీసం ఫస్ట్‌క్లాస్‌కూడా రాక డిగ్రీక్లాసుల్లో ఎంతమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. నిజంగా హృదయమున్నవారికి ఈ కథ (ఆఫీసర్ రామారావే) కనువిప్పు కలిగిస్తుందన్నంత మంచి కథ ప్రగతికి అందించిన జి రాఘవగార్కి కృతజ్ఞతలు. కవితల్లో ఆ రోజు, ఒక పువ్వు నేల రాలింది." చాలా బాగున్నవి. మా అభిమాన సినీనటి జమునగారి జవాబులు ప్రచురించుచున్నందుకు థాంక్స్

కె. వరలక్ష్మి, సుజాత, తాడిగడప.

ఇతరపత్రికలవలె ప్రకటనలతో నింపివేయక, మెన్నో కథలతో కవితలతో ప్రగతిని అందజేస్తున్న మీకు మా ధన్యవాదాలు. 17 12.71 ప్రగతి వనితా వాణి భానుమతి ఆంజనేయులుగారి "ఇంటిఆవిడ అధికారం" అనే వ్యాసం చూడండి. ఆవిడ యేదో ప్రయాణాలని వ్రాశారేగాని వాస్తవంగా జరిగినట్టు తోచదు. తనకి తమిళం తెలియదని రచయిత్రిగారే అన్నారు. మరి ఇంటి ఆవిడ ఫోనులో తన భర్తతో పుప్పు మొదలు వచ్చి మిరపకాయల వరకూ తెమ్మని మాట్లాడినట్టు రచయిత్రికి యెలా అర్థమయిందో తెలియదు. పోనీ, అదేమంత పెద్ద తప్పుకాదు. కాని ఇంటి ఆవిడ మద్రాసుకు ట్రంకాలు మాట్లాడినట్లూ బిల్లు యింటికి పంపవద్దని, రచయిత్రి భర్తగారి ఆఫీసు అడ్రసుకు పంపమన్నట్టు చెప్పిందని రచయిత్రి వ్రాశారు. ఇది విడ్డూరంగా వుంది ఎందుకంటె టెలిఫోను యెవరి పేరుతో వుందో వాళ్ళ పేరుకే

17.12.71 [illegible] టెలిఫోను బిల్లులు వస్తాయి. అంతేకాని యెవరెవరు మాట్లాడుతారో వాళ్ళ అడ్రసులకి బిల్లురాదు. తర్వాత టెలిఫోను వున్నవాళ్ళు వసూలు చేసుకోవచ్చును.

తరువాత రచయిత్రి శ్రీవారు వకరోజు ఇంటికి రాగానే "మద్రాసులో మీ వాళ్ళు యెవరున్నారు వాళ్ళతో యేడుస్తూ మాట్లాడవలసిన అవసరం యేమొచ్చింది అని అడిగేరట, దాంతో ఇద్దరికీ కలతలు వచ్చేయట ఎంత సిల్లీగా వుంది" ఫోనులో యేడుస్తూ మాట్లాడినట్టు ఆయనకేం తెలుసు? కలగన్నారా. ట్రంక్ ఎక్స్చేంజివాళ్ళు రికార్డు చేసి ఆయనకి పంపించారా. లేక ట్రంకాల్ బిల్లు పంపేటప్పుడే 'ఇలా మీ శ్రీమతి మద్రాసులో యేడుస్తూ మాట్లాడేరు' అని బిల్లులో వుందా? యెంత అసహజంగా వుంది.

పై వ్యాసం చదివినవాళ్ళు నాతో యేకీభవిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి కె. లక్ష్మీరావ్, మద్రాసు.

# చెప్పు దెబ్బ

[ 12 వ పేజీ తరువాయి]

బొమ్మలు అందంగా కనపడ్డాయి.

కుడివైపుమూలఒకచిన్నస్టూలు మీదఖాళీసీసాలు రెండు గ్లాసులు ఉన్నాయి.

ఎడంవైపున మంచం మీదకు దృష్టిమరల్చాను నా తల తిరిగి పోయింది. అసలు నా కళ్ళు సరిగ్గా పని చేస్తున్నాయ అనే అనుమాన మొచ్చింది. ఏమి తోచలేదు, మరోమారు పరీక్షించి చూశాను. సందేహము లేదు. నా కళ్ళు సరిగ్గానే పని జేస్తున్నాయి, ఆడా. మగా ఒకరినొకరు గట్టిగా కౌగిలించుకొని పడుకున్నారు.

ఇంకో అడుగు ముందుకేసి చూశాను.

ట్యూబులైటు వెలుగులో ఇద్దరి మొహాలుస్పష్టంగా కనబడు తున్నాయి.

ఆమె - భీమా కంపెనీ ఏజంటు రామారావు గారి భార్య - పేరు - రాధిక

అతను భీమా కంపెనీ ఏజంటు రామారావు కాదు!!!

రాఘవరావు!!! నా క్లాసుమేటు!!? అంతకంటే ముఖ్యంగా శ్రీ సక్షేమశాఖలో అసిస్టెంటు డైరెక్టరు!!!?

రాధిక. గుర్నాధాన్ని ప్రత్యక్షంగా చెప్పుతో కొట్టింది. పరోక్షంగా నన్ను కొట్టలేదా!? చెప్పు దెబ్బ!!

★

Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd by M. Narasimham at Swatantra Art Printers, Vijayawada-4. Editor - M. Chandrasekhara Rao.
Cover page printed at Jupiter Lithos, Vijayawada-7. Regd. No. H. 958.